పత్రికా రిజిస్ట్రేషన్ అడ్రస్ అన్నవరం. Reg No 1118

# ఆంధ్రపత్రిక

515942

Founder : K, NAGESWARA RAO

VOL. 30. ANDHRA PATRIKA, MADRAS. MONDAY, 14-2-1944 No. 265

# ఆంజియో యుద్ధం: చర్చిలు ధైర్యం

## కాసినో పట్టణంలో ఇంటింటికీ యుద్ధం

లండన్, ఫిబ్రవరి 12 —

పరిస్థితులు మన కెంతమాత్రమును భీతావహంగా లేవని ధైర్యవచనములుగా నేటిరాత్రి చర్చిలు ప్రధాని మిత్రరాజ్యాల కన్నింటికి ఒక సందేశమును ప్రకటించెను.

ఆంజియోవద్ద జరుగుచున్నయుద్ధం ఇరువైపుల కొంతకాలము ముందిగిందినప్పటికి, మిత్రసేనల బలం అధికమైనట్టిది లేదని చర్చిలు ప్రధాని ప్రకటించెను. ఆంజియో వద్దనున్న మిత్రసేనల - సైనికసంఖ్యాబలము గాని, ఆయుధసామగ్రి బలముగాని, చాలా సమృద్ధిగా నున్నవనియు జర్మనులు ఓడించి మిత్రసేనలు రోమునగరం మీదికు దండయాత్ర సాగించుటకు ఎట్టి సంశయమున్న లేదనియు, ఇటలీలోని మిత్రసేనానులకు అలెగ్జాండరున్ను, మెయిట్లాండు విల్సనున్నూ తెలియ జేయుచున్నారు.

ఇటలీ అమెరికను సేనకు ప్రధానసేనకు ఫిరంగులు, టాంకులు సమృద్ధిగా నున్నవి కొత్త ఆయుధసామగ్రులను వేవులో దించుటకు వీలులేకుండా వర్షంకురిసినది. మంచు విపరీతంగా కురిసినది గాలి విపరీతంగా వీచుచుండెను. అయినప్పటికి, చాలా యుద్ధసామగ్రి ఆంజియోరేవులో దింపబడెను.

### శత్రుప్రచారం

ఆంజియో వద్ద జరుగుచున్న యుద్ధంలో మిత్రసేనలు నీడిపోవుచున్నట్లుగా జర్మనులు ఇటీవల చాలా ప్రచారం చేస్తున్నారు. అందువల్ల మిత్రరాజ్యాలలోని ప్రజలకు కొంత ఆందోళనకలుగుచుండుటచేత, అట్టి ఆందోళనను పోగొట్టుటకై చర్చిలు ప్రధాని ప్రకటించిన సందేశము అక్కరకు రాగలదు. ఆంజియోవద్ద జర్మనులకు ఉన్నటువంటి పిరంగిదళమునకంటె చాలా ఎక్కువబలమైన పిరంగిదళము మిత్రసేనలకు కలదనియు, సైన్యంకూడా జర్మనులకంటె మిత్రపక్షమునకే ఇటల ఎక్కువగా నున్నదనియు అలెగ్జాండరు సేనానియు, విల్సనుసేనానియు తెలియజేసినరని చర్చిలు ప్రకటించెను. ఈసేనానుల ప్రకటనలనుబట్టి చూడగా ఆంజియో యుద్ధవిషయంలో మనము ఆశ్చర్యపడవలసిన అగత్యంలేదని చర్చిలు ప్రకటించెను.

ఆంజియో యుద్ధరంగం నుండి వచ్చిన కొందరు దేశస్థులు చెప్పిన విషయములను బట్టి అచట యుద్ధం అతి తీవ్రంగాయున్నది. జర్మనుల ఫిరంగిగుండ్లు నిరంతర వర్షంగా కురియుచున్నవి. ఒక్కొక్క భవనంమీద జర్మను ఫిరంగిగుండు పడితే పైకప్పునుంచి పునాదుల వరకు చొచ్చుకొనిపోయి అటుపైన 10 సెకండ్లకు ఆ గుండు ప్రేలుచున్నదట.

బ్రిటిషువిమానదళము యుద్ధరంగంలో ఎగురుచున్నంతసేపు జర్మను విమానదళము కన్పించదు. కాని, బ్రిటిషు విమానాలు వెళ్లిపోయినతోడనే జర్మనువిమానాలువచ్చి అతి క్రూరంగా క్రిందుగాఎగిరి దిగుడుదాడి జరుపుచు బాంబులు వేయుచున్నవి.

నేపిల్సునుండి అమెరికను రేడియో ఇట్లు ప్రకటించెను. జర్మనులతో ఇచటిపోరాటం అతిభీకరంగా జరుగుచున్నది. ఇచట మిత్రసేనలు వ్యగ్రంగా శత్రువుమీదకు దండెత్తకుండా, స్వరక్షణకొరకు మాత్రమే పోరాడుచున్నవని రూటరు ప్రత్యేక విలేఖరి తెలియజేయుచున్నాడు.

అచటి సేనానియగు అలెగ్జాండరు ఇట్లు ప్రకటించెను.

ఇచట జర్మనులు తీవ్రంగాయుద్ధంచేయుటచూడగా తమ సర్వశక్తులను ప్రయోగించి మిత్రసేనలను యీ సముద్రతీరమునుండి పూర్తిగా వెళ్లగొట్టవలెననే దృఢసంకల్పంతో ఉన్నట్లుగా తోచుచున్నది.

(1) "డివిజన్లు" (2) మారినస్ అను రెండు బ్రిటిషు యుద్ధనౌకలు సముద్రములోనుండి కోస్తామీద నున్న జర్మను సైనికస్థావరములపై గత రాత్రి ఫిరంగులను కాల్చెను.

### కాసినోనగరంలో యుద్ధం

ఆంజియోవద్ద జర్మనుల ఒత్తిడిని త్గించుటకై కాసినోవద్ద నున్న మిత్రసేనలు చాలా తీవ్రంగా విజృంభించుచున్నవి కాసినోనగరంలో ఒక్కొక్క యిల్లు ఆక్రమించుటకు మిత్రసేన తీవ్రంగా పోరాడుచున్నది. ఒక్కొక్క గది, ఒక్కొక్క గోడ చొప్పున అత్యంత ప్రయాసతో మిత్రసేనలు ఆక్రమించుచున్నవి. కాసినోకు వాయవ్యంగా ఉన్న అబ్బేకొండను ఆక్రమించుటకు మిత్రసేన లింకను 100 గజాలు ముందుకు పోవలసియున్నది. అందు కొరకై మిత్రసేన పోరాడుచున్నది.

గారిగ్లియానోనది దిగువను పోరాడుచున్న బ్రిటిష్ సేన కాసిల్ ఫార్టికి వాయవ్యంగా 3 మైళ్లదూరంలో ఉన్న ఆర్డిను కొండమీదకు దండెత్తివచ్చిన జర్మనులను తరిమివేసెను.

గతవారంలో 8 వేలు మంది జర్మనుసైనికులు ఖయిదీలుగాపట్టుపడిరి. ఇటలీ దండయాత్రప్రారంభమైనదానితనుండి యింతవరకు 18 వేలమంది ఖయిదీలుగా పట్టుకోబడిరి.

రోమునుకాపాడుటకు క్రయిస్తవజగద్గురువగు పోపుడుక్కు వేసంగిమకాము అయిన కాసిల్ గాండాల్ఫో ఇప్పుడు జర్మనుసేనతో నిండియున్నది. అది యుద్ధరంగంగా ఉంది.

# అరకానులో తీవ్ర యుద్ధం

## శత్రుసైన్యముల పార్శ్వభంగప్రయత్నం

### మిత్రబలముల వెనుక శత్రుదళ స్థావరం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 —

అరకాన్ రంగంలో టాంగ్ బజారుకు నైరృతిన మిత్రబల రహదారులపై, శరత్రు ప్రవేశములపై జపానుబలములు దాడులు సాగించినవి. శత్రు ప్రయత్నం చివరకు వ్యర్థమైనది.

తొమ్మిది రోజులుగా పోరు జరుగుచున్నది. ఒకే సమయంలో అనేక దిక్కులనుండి శత్రుప్రవేశములు మిత్రబల స్థానములను దుట్టకిచేసినవి. సంఘర్షణలలో శత్రుసైనికులనేకులు గాయపడిరి

ఇప్పటికి మిత్రబల స్థావరముల వెనకభాగంలో శత్రుసైన్యములు వుండనే వున్నవి.

టిడిం ప్రాంతంలో ఒక గుట్ట మిత్రబలాధీనమైనది. కార్టువైటు ప్రాంతంలోని శత్రు స్థావరములపై మిత్రరాజ్య విరంగులు సుంస్లు ప్రేల్చినవి.

మాయూ ప్రాంతంలో తూర్పు, పడమరలు కలుపుకొని పశ్చిమశేలో తమ బలములు నిల్పుకోవలెనని శత్రువు యత్నించెను. మిత్రబలములను పార్శ్వభంగంగావింపవలెనని సంకల్పించెను. సంకల్పం నెరవేరలేదు.

### బెంగాల్ క్షామనివారణకు మహాయజ్ఞవిరాళం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 —

మహాయజ్ఞసంఘంవారు బెంగాల్ క్షామ నివారణకు 25,000 రూపాయలు విరాళమిచ్చారు

# దేశదుస్థితి నివారణ కర్తవ్యము

## అ. పక్ష సమావేశోద్దేశం: మాళవ్యా ప్రకటన

### మాళవ్యాతో ప్రముఖుల సంప్రదింపులు

అలహాబాదు, ఫిబ్రవరి 12: పండిత మాళవ్యాగారు సమావేశపరుప సంకల్పించిన అఖిలపక్ష మహాసభ ఢిల్లీలో మార్చినెలలో జరుగునని తెలియుచున్నది. ఆసమావేశమువల్ల ప్రభుత్వవైఖరిలో కొంత మార్పు కలుగవచ్చునని మాళవ్యాగారు పూర్తి విశ్వాసముతో నున్నట్లు తెలియుచున్నది.



మోహన మాలవ్యాగారితో అఖిలపక్ష సభా సమావేశసన్నాహముల విషయమై మాలవ్యాజీతో మాట్లాడిరి.

సర్ తేజబహదూరు సప్రూగారు, అలహాబాదు విశ్వవిద్యాలయ వైసు ఛాన్సెలరగు డా॥ సచ్చిదానంద సింహాగారు కూడా పండిత మాలవ్యాగారితో మాట్లాడిరి.

మాలవ్యాగారి కిప్పుడు ఆరోగ్యం చాలా బాగాఉన్నది. మార్చినెల మొదటివారంలో వారు ఢిల్లీకి వెళ్ళెదమను చున్నారు.

పండిత హృదయనాథ కుంజ్రూగారు ఢిల్లీకి వెళ్లుటకు పూర్వం మాలవ్యాగారితో అఖిలపక్షసమావేశమును గూర్చి మాట్లాడిరి.

యునైటెడ్ ప్రెస్ ప్రతినిధితో మాలవ్యాగారిట్లనిరి. "దేశంలో ఏర్పడిన ఆర్థిక రాజకీయ స్థితి పరిస్థితులవల్ల ప్రజలు చాలా దుర్భరస్థితిలో నున్నారు. ప్రజల దుర్భరావస్థను తొలగించుట అత్యావసరము కర్తవ్యము అందుకొరకై దేశంలోని వివిధ రాజకీయపక్షముల నాయకులు సమావేశమై సంప్రతింపడం మంచిది. అన్ని పక్షాల నాయకులు అంగీకరించి తోడ్పడితే అట్టి సమావేశం జరుపబడును.

ముస్లింలీగువారికికూడా ఆహ్వానములు పంపబడును. ఈ సమావేశప్రభావం గవర్నమెంటువారిమీద కొంత పనిచేస్తుంది

బొంబాయిలో దరిమూపుచేయగా ఇచట రైటు ఆనరబిలు జయకరుగారికి, సర్ పురుషోత్తందాసు ఠాకూరుదాసుగారికి సర్ హెమీ మోడీగారికి, భూలాభాయి దేశాయిగారికి తదితర ప్రముఖులకు ఇంకా మాలవ్యాగారి ఆహ్వానములు రాలేదని తెలియుచున్నది.

ఈసభా సమావేశసందర్భంలో నా పేరు పత్రికలలో మీచారుగారి నాకింకా ఆహ్వానం రాలేదని మోడీగారు అన్నారు.

పండిత రాధాకాంత మాలవ్యాగారు ఒకటి రెండు రోజులలో బొంబాయికి రానున్నారు. అప్పుడు వారు ఇష్టాగోష్ఠిగా ఇచటి నాయకులతో మాట్లాడెదరు.

### ప్రముఖుల సంభాషణలు

సంయుక్తపరగణాల అసెంబ్లీసభకు అన్యక్షులైన సర్ సీతారామారావుగారు అలహాబాదుకు వచ్చి నేటిసాయంకాలం పండిత మదన మోహన మాలవ్యాగారితో అఖిలపక్షసభా సమావేశసన్నాహముల విషయమై మాలవ్యాజీతో మాట్లాడిరి.

సర్ తేజబహదూరు సప్రూగారు, అలహాబాదు విశ్వవిద్యాలయ వైసు ఛాన్సెలరగు డా॥ సచ్చిదానంద సింహాగారు కూడా పండిత మాలవ్యాగారితో మాట్లాడిరి.

మాలవ్యాగారి కిప్పుడు ఆరోగ్యం చాలా బాగాఉన్నది. మార్చినెల మొదటివారంలో వారు ఢిల్లీకి వెళ్ళెదమను చున్నారు.

పండిత హృదయనాథ కుంజ్రూగారు ఢిల్లీకి వెళ్లుటకు పూర్వం మాలవ్యాగారితో అఖిలపక్షసమావేశమును గూర్చి మాట్లాడిరి.

# అఫ్రికా భారతీయ సమస్య

## వావెలు - స్మట్సు ఉత్తర ప్రత్యుత్తరాలు

ఢిల్లీ, ఫిబ్రవరి 12

లండనునందు ఏప్రిలులో జరుగు అధినివేశ ప్రధాన మంత్రుల సభయందు భారతీయ ప్రతినిధిగపోవు సర్ ఫిరోజ్ ఖాను నూనుగారు ద. ఆఫ్రికాలో భారతీయుల నిషేధ చట్టముగూర్చి ప్రస్తావించెదరని తెలియుచున్నది

ఈ లోగా యీ విషయమై వావెలుగారికి స్మట్సుగారికి ఉత్తర ప్రత్యుత్తరములు జరుగుచున్నవని తెలియుచున్నది.(స్వ వి)

# సైనికులకు గృహవసతులు

## భారత శాసనసభలో ప్రశ్నోత్తరములు

ఢిల్లీ, ఫిబ్రవరి 11 —

సైనికులకుగాను గృహములను పుచ్చుకొను విషయమై భారత శాసనసభలో ఏ. సి. దత్తాగారడిగిన ప్రశ్నల పరంపరకు సమాధానము చెప్పుచు దేశరక్షణ శాఖ కార్యదర్శి ఆగిల్వీగారిట్లు చెప్పిరి.—

ప్రభుత్వమువారు దే.ర. నిబంధనల క్రింద యిండ్లను వశపరుచుకొనుట చేత కలకత్తాలో సివిల్ ప్రజలకు యిబ్బంది కలిగెనని ప్రభుత్వమువారికి తెలియును. వేరు గృహవసతులను చూపు బాధ్యతను ప్రభుత్వమువారు వహింపజాలరు. తప్పనిసరియైనప్పుడు గృహములను వశపరుచుకొనుచున్నారు గృహములను వశపరుచుకొనునిమిత్తమై ప్రభుత్వశాఖవారు పెట్టు దరఖాస్తులు ఒక సలహా సంఘముచే విచారింపబడుచున్నవి ఈ సలహాసంఘ ప్రభుత్వమువారు విచారించి తుదినిర్ణయము గావింతురు. నోటీసివ్వవలెనని ప్రభుత్వమువారి ఉత్తరువులలో కలదు కాని కొన్ని సమయములలో కొద్ది నోటీసిచ్చుటతప్పనిసరియగును సైన్యములకుగాను బ్రహ్మాండమైన భవన నిర్మాణ కార్యక్రమమును కొనసాగించుచున్నారు ఇప్పుడు కలకత్తాలోనున్న బ్రిటిష్, మిత్రమండలి సేనలలో 100 కి 85 వంతులు మాత్రము ప్రజలనుండి పుచ్చుకొన్న గృహములలో నున్నారు. 100 కి 42 వంతులు తాత్కాలికముగా నిర్మించిన గృహములలోను, 100 కి 13 వంతులు స్థిరమైన బారాకాసులలోను వున్నారు

ఈ విధముగా గృహములను పుచ్చుకొనుటవల్ల పౌరులకు సైనికులయెడల వైమనస్యము కలుగదాయని యడుగగా విరివిగా గృహములను పుచ్చుకొనుచో పౌరులకుయిబ్బందికలుగుననియు, ఇందుకుకారణము యుద్ధమేయని ప్రజలకు తెలియునని ఆగిల్వీగారు చెప్పిరి.

హైకోర్టు న్యాయమూర్తులు, మేజిస్ట్రేట్లు నివసించు గృహములను వశపరుచుకొనిరనియు రాష్ట్రీయ ప్రభుత్వమువారు యేమియు చేయజాలక పోయిరనియు ప్రభుత్వమువారికి తెలియునా యని యడుగగా, అట్లు జరిగియుండవచ్చుననియు, స్థానికాధికారుల చర్యలలో జోక్యము కలిగించుకొనుట కష్టమనియు ఆగిల్వీగారు చెప్పిరి.

నవాబ్‌జాదా : సైనికాధికారులపేర సివిల్ అధికారులు చాల అకార్యములు చేయుచున్నారని గౌరవనీయ సభ్యునికి తెలియునా?

సమాధానము : అట్టి అకార్యములు జరుగుచున్నసంగతి నాకు తెలియదు.

# ఒడెస్సా లోవు రైల్ మార్గానికి యుద్ధ ప్రారంభం

## లూగానగర పరిసరములందు పోరాటం

మాస్కో, ఫిబ్రవరి 12: లెనినుగ్రాదురంగంలో బాటెట్సుకయా రైల్వేజంక్షనును రష్యనులు స్వాధీనపరచుకొనిరనియు, ఒక రష్యా సైనిక దళం లూగానగర పరిసరములచేరి అచ్చటి శత్రుసేనలతో పోరాడుచున్నదనియు అధికారప్రకటన గావింపబడినది.

దక్షిణమున ఒడెస్సా లోవు రైలుమార్గమునకు తీవ్రమగు పోరాటం ప్రారంభమైనట్లు వార్తలు వచ్చినవి.

దక్షిణమున జర్మనుల స్వాధీనమందున్న ఒడెస్సా-లోవు రైలుమార్గమును స్వాధీనపరచుకొనుటకు రష్యా సేనలు యుద్ధం ప్రారంభించినవి. రష్యాసేనలు కొన్నిచోట్ల ఈ ట్రంకు రైలు మార్గమునకు 30 మొదలు 40 మైళ్లదూరములో నున్నవి. రుమేనియాలోని నూనెగనులకు దక్షిణదిక్కులో. నాజీలు ఏర్పరచుకొనిన ప్రధాన రక్షణ శ్రేణిని విచ్ఛిన్న మొనర్చి 200 మైళ్ల పొడవున రష్యాసేనలు ముందుకు నడచుచున్నవి ప్రతిచోట జర్మను సేనలు అపారమగు నష్టములకు గురియగుచు అపజయము నొందుచున్నవి ఈ ప్రాంతంలో భర్నసు, నికోలేవు, ఒడెస్సాలో జర్మను సేనానిజనరలు మాన్‌స్టీను గారు ఏర్పరచుకొనిన ప్రధాన సైనికకేంద్రాలు టొవరోవ రైల్వేజంక్షను రష్యనుల వశమైనదనియు, తత్ఫలితంగ ట్రంకురైలుమార్గమును కలుపు రెండు చిన్నరైలుమార్గాల




నుపయోగించుకొనుసౌకర్యం శత్రువుకు లేకుండునని యు వార్తవచ్చినది

క్రివాయిరాగ్ ప్రాంతాన రష్యాసేనలు చక్కని రక్షణలను నిర్మించుకొని శత్రువున పూర్తిగ ఓడగొట్టుటకు సన్నాహములు గావించుకొనుచున్నారు. పోల్టప్రాంతాన వలయాకారమున చిక్కుకొనియున్న జర్మను సేనలను విడిపించుటకై కడచిన 24 గంటలలో జెనరలు మాన్‌స్టీనుగారు గావించిన ప్రయత్నములన్నియు పూర్తిగ విఫలమైనవి.

### లెనినుగ్రాదురంగం

లెనినుగ్రాదు రంగంలో లూగావైపుకు దాడి సలుపుచున్న రష్యాసేనలు జిల్లాకేంద్రనగరమును ప్రధాన రైల్వేజంక్షనును బాటెట్సుకయా నగరాన్ని స్వాధీనపరచుకొనిరి. ఈనగరం నోవగరాదు రైలుమార్గమున లూగాకు 15 మైళ్లు తూర్పున యున్నది. మరియొకవైపునుండి లూగానగరంపై దాడి వచ్చుచున్న రష్యాసేనలు నగరానికి 7 మైళ్లు దూరములో నున్నవనియు, మరొకరష్యనుసేన నగరపరిసరాలు చేరి అచ్చటనున్న శత్రుసేనలతో పోరాడుచున్నదనియు వార్తలు వచ్చినవి.

# సోదరసైనికుని హత్య

## జపాన్ సైనికుల దారుణ కృత్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 —

అస్సాం - బర్మా సరిహద్దులో భారత సైన్యంచేతిలో చిక్కిపోయిన తమ సోదరసైనికుని ఒక జపాన్ దళంలోని మిగతావారు కాల్చి చంపేశారని ఒక ఉదంతం వార్త తెలియవచ్చింది.

గూర్ఖాలు చుట్టుముట్టిన ఒక కొండ స్థావరంమీదినుంచి తప్పించుకోపోయిన ఆరుగురు శత్రుసైనికులలో అయిదుగురు దాటి వెళ్లారు. వెనక మిగిలిన ఒకడిని జపాన్ సైనికులే కాల్చి చంపేశారు.

# పిన్లండు ప్రభుత్వం రాజీనామా ఇవ్వలేదు

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 12 —

ఫిన్లండుప్రభుత్వం రాజీనామా ఇవ్వలేదని ఇక్కడి ఫిన్లాండు రాయబారి తెలియజేస్తున్నాడు నిర్బంధంగా లొంగిపోవలెనని రష్యాకోరినమీదట ఫిన్లండు ప్రభుత్వం రాజీనామా ఇచ్చిందన్న వార్త అబద్ధమని ఆయనప్రకటించెను.

# సోఫియా కళాశాల అపిలియేషను రద్దు

బొంబాయి, ఫిబ్రవరి 13 —

సోఫియా (స్త్రీల) కళాశాలను బొంబాయి విశ్వవిద్యాలయానికి అనుబంధమైవున్న విద్యాసంస్థల పట్టికలోనుంచి తొలగిస్తూ నేడు విశ్వవిద్యాలయ సెనెట్‌సభలో తీర్తానించారు. ఈ విశ్వకళాపరిషత్తు జీవనంలో 87 ఏండ్లకుగాను ప్రప్రథమంగా నేడే 'కళాశాల తొలగింపు' జరిగింది.

విద్యార్థినులను క్రైస్తవమతంలో చెర్చుకొనడానికి జరిగిన ప్రయత్నంలో కళాశాలాధికారులు సహకారం సల్పిరనే కారణంగా 'తొలగింపు' జరిగింది.

'తొలగింపు' తీర్మానం జరిగినతక్షణమే 'అనుబంధ' తీర్మానం మరొకటి సెనెట్ సభలో ఆమోదింపబడినది. ఇక మూడేండ్లు వరకు కళాశాలను విశ్వవిద్యాలయానికి అనుబంధించి వుంచదగునని అతీర్మానం సూచిస్తున్నది.

తొలగింపు నిర్ణయం చేయవలసిందిగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలరు గవర్నర్-సెనెట్‌తీర్మానం ఆయనకు కేవలం శిఫారసుమాత్రమే అవుతుంది తీర్మానాన్ని అమలు జరపవలసింది గవర్నరే.

తొలగింపు తీర్మానం చర్చలో చాల రిజర్వేషన్లు జరిగింది. వివాదంలో హైకోర్టు న్యాయమూర్తులు, ప్రజాతీవరంలో పేదలన్నికగన్న ఇతరముఖ్యులు (సర్ సెటల్వాడ్ సర్ ఆర్. పి. మసానీవంటివారు) పాల్గొన్నారు.

# ఒరిస్సా అసెంబ్లీ కాంగ్రెసువాదులు

కటక్, ఫిబ్రవరి 11—

స్వామి విచిత్రానందదాసుగారు (ఒరిస్సా అసెంబ్లీలోని కాంగ్రెసు పార్టీనాయకులు) తారీతిగా ఒక ప్రకటనచేసిరి -ఒరిస్సా అసెంబ్లీలోని 7గురు కాంగ్రెసుపక్షసభ్యులు మంత్రివర్గపక్షంలో చేరదలంచియున్నారని జగన్నాథమిశ్రాగారు ప్రకటించిరి వారు పేర్కొనిన 7 మందిలో (1) ప్రఫుల్లరాయిలాల్ (2) బి. సి. బాబారు (3) భరత్ భాయి (4) పునియానాయిక్ (5) జగత్ బంధునింగగార్లు ఆ ప్రకటనతో తమకు సంబంధంలేదని చెల్లడించారు మిగిలిన ఇద్దరు గోడమీది పిల్లులవలె ఉన్నారు.

జస్టుమినిస్టరు, ఫిబ్రవరి 11 —

పార్లమెంటు సభ్యులు కొందరు ప్రభుత్వోద్యోగములు చేయుచున్నప్పటికి, పార్లమెంటు సభలో సభ్యత్వము కలిగియుండవచ్చును అనే చట్టమును నేడు కామన్సు సభలో బ్రిటిష్ విదేశాంగ మంత్రియగు యీడెనుగారు ప్రతిపాదించిరి. ఈ రీతిగా సభ్యత్వవరంగం కాపుంగా ప్రభుత్వోద్యోగములు చేయుచిన సభ్యులసంఖ్య 25 మంది మాత్రమే యున్నది

# శాశ్వతంగా ఒకడేనా మన ఏలిక?

## వెండెల్ విల్కీ ప్రశ్న

పోర్టులాండ్, (ఓరెగన్) ఫిబ్రవరి 12:—

"శాశ్వతంగా ఒకడే మనఏలిక అని భావిస్తే తప్పు, తమ ప్రత్యర్థులను అధికారంలో నుంచి లాగివేయడానికి ఇంతకన్నా మంచి తరుణం మరిక రాబోదని రిపబ్లికన్ పార్టీ సభ్యులను హెచ్చరిస్తూ నేడు వెండెల్ విల్కీ స్థానిక ప్రచారక సభలో ప్రసంగించెను.

యుద్ధంలోకంటె యుద్ధానంతరం మరింత గందరగోళం వ్యాపిస్తుందనీ, చిక్కు సమస్యలు ఏర్పడతవనీ విల్కీ చెల్లడించెను.

# అదనపు జిల్లాలలో బియ్యం ధరలు

మదరాసు, ఫిబ్రవరి 13:—

సివిలు సప్లయిసు కమిషనరు యిట్లు ప్రకటించెను: ద.ఆర్కాటు, తంజావూరు, తిరుచనాపల్లి, నెల్లూరు, గుంటూరు, కృష్ణ, తూర్పుగోదావరి, పడమరగోదావరి జిల్లాలనుండి లోటు జిల్లాలకు ప్రభుత్వంవారు బియ్యంకొని పంపుచున్నారు. మణుపబియ్యానికి ఆయా జిల్లాలలోగ రిటైల్ ధరలు (ఎఫ్. ఒ. ఆర్) ప్రభుత్వంవారు యిట్లు నిర్ణయించిరి:—

నెల్లూరు—1 వరకం రూ 9-2-0 2 రకం (నిర్ణయించలేదు) కురవయి-నిర్ణయించలేదు.

కృష్ణ, గుంటూరు, తూ. గోదావరి, ప. గోదావరి:—1 వ రకం రూ 8-8-0, 2 వ రకం రూ 8-4-0, కురవయి (లేదు)-

తిరుచినాపల్లి 1 వ రకం—8-15-0 2 వ 8-11-0. కురవాయి—8-4-0.

ద. ఆర్కాటు, తంజావూరు 1 వ రకం -8-11-0, 2—8-7-0, కురవయి రూ. 7-15-0 బండిఖర్చులు రయిలుపెట్టెలో వాలి.

# బాటా బూట్సులు

## 70 లక్షలు తయారుచేయబడును

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:—

ఇకమీద బాటాకాన్వాస్ బూట్సులు ఒకరకం జత రు 2-2-0 లకు, ఇంకొకరకం జత రు 1-13-0 లకు దొరకగలవని ఇండియా ప్రభుత్వం ప్రకటిస్తున్నది. పోతరబ్బరును నిర్బంధించినందువల్ల లభ్యమైన రబ్బరు స్టాకు కొంత విస్తారంగా ఇప్పుడున్నందువల్ల ఇది సాధ్యమైనది.

1944 లో ఈ పాత-కొత్త రబ్బరుతో 60 లక్షలజతల కాన్వాస్ బూట్సులు, పైన తోలువేసిన బూట్సులు 10 లక్షల జతలు తయారవుతవి. తోలుపైనవేసిన బూట్సుల ధరలు ఇంకా నిర్ణయంకాలేదు.

బాటా కంపెనీయేకాక ఇతర కంపెనీలు ఇదివరకంగా బూట్సులు తయారుచేసేదానికి ప్రభుత్వం ఏర్పాట్లు జరిపిస్తున్నది.

### పరిశోధన ప్లానింగు కమిటీ

ఢిల్లీ, ఫిబ్రవరి 12:—

యుద్ధానంతర పరిశోధన ప్లానింగుకమిటీ ప్రథమసభ హైదరాబాదులో జరుగును. శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధనసంఘ సభ మార్చి 6 వ తేదీన ఢిల్లీలో జరుగును.

# బి. యన్. ఆర్. తప్ప అన్ని రైల్వేలు ప్రభుత్వపరం

## ప్రభుత్వ ఆదాయ వివరణ

(స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:—

ఏప్రిల్ ఒకటవ తేదీకి యం. యస్. యమ్., యస్. ఐ. రైల్వేలు ప్రభుత్వవశం కావడంతో బి. యన్. రైల్వే ఒక్కటి తప్ప తతిమ్మా రైల్వేలన్నీ కంపెనీల చేతుల లోనుండి ప్రభుత్వపరమై పోవును.

యం. యస్. యస్. రైల్వేకంపెనీకి 6 కోట్ల 67 లక్షలు, యస్. ఐ. ఆర్. కంపెనీకి 1 కోటి 48 లక్షలు ప్రభుత్వం చెల్లిస్తున్నది.

ఇకమీద యం. యస్. యమ్. రైల్వేద్వారా ప్రభుత్వానికి సాలుకు 39 కుటిలరూపాయలు, యస్. ఐ. ఆర్. ద్వారా 10 లక్షల 24,000 రూపాయిలు ఖండితంగా ఖర్చులోమినహాయింపు వుంటుంది.

అధికలాభం సొమ్ముగూడ్సు ఇకమీద ప్రభుత్వానికే చెందిపోతుంది.

జడ్జిపుస్ కమిటీ సిఫారసు ననుసరించి కొన్నికొన్ని రైల్వేలను ఒక కూటమిలో చేర్చి నడిపించడం యుద్ధపరిస్థితులలో సాధ్యంకాదని అంటున్నారు.

యం. యస్. యస్. రైల్వే పై నూటికి దాదాపు అయిదుముప్పావుపంతున, యస్. ఐ. రైల్వేపై దాదాపు ఆరుముప్పావువంతున ప్రభుత్వానికి పట్టీ గిట్టుబాటవుతుందని అంచనా తేలింది.

# బిరియం, బిండి మిల్లు యజమానులకు!

## యెమెరీ వాడుకదారులందరికి

"అలిరాక్సు" సింతెటిక్ యెమెరీ

"అలిరాక్సు" సరియైన యెమెరీ

తయారుచేయువారు:—E. K. Dickins, Shevaroy Bauxite Mines, Yercaud P.O.

ఇది మొదటి తరగతి యండియన్ ప్రాడక్టు. విదేశములనుండి దిగుమతి చేయబడుచున్న ఉత్తమతరగతి యెమెరీకంటె శ్రేష్ఠమయినదిగా కాకున్నను, దానితో సమానమయినదిగ పరిగణింపబడినది. ఇతర మీ యిసుమేమన్ యమెరీకన్నను నిక్కువలి సేలైనది.

"అలిరాక్సు" ఇండియాగవర్నమెంటు సప్లయి డిపార్టుమెంటువారిచే ఆమోదింపబడినది. సదరు డిపార్టుమెంటువారు, ఇండియన్ రైల్వేలకు రైల్వేమూలశాఖవారికిని సప్లయి చేయబడుచున్నది. ఇతర వివరములకు.

M/s. GORDON, WOODROFFE & CO., (MADRAS) Ltd.
P. B. No. 42, MADRAS.

నోటీసులు

## కోటప్పకొండ క్షేత్రం

**కోటప్పకొండవద్ద మహాశివరాత్రి** వుత్సవము 19-2-44 లగాయతు 22-2-44 వరకు జరుపబడును. యాత్రికుల సౌకర్యార్థము కొండవద్ద లయిట్లు, మంచినీటి వసతులు, పందిళ్లు, కాలక్షేపములు వగైరాలు దేవస్థానంవారు, జిల్లాబోర్డువారు, హెల్తు డిపార్టుమెంటువారు, అన్ని యేర్పాట్లు సక్రమముగా జరుపుచున్నారు. యాత్రికుల ప్రయాణ సౌకర్యములకు లెను యేర్పాట్లు జరుగుచున్నవి. యాత్రికులు యథావిధిగా వుత్సవమునకు వచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకోవచ్చును.

జి. వి. సూర్యారావు, బి. ఏ.,
దేవస్థానం మేనేజరు, నర్సారావుపేట.

## రాత్రులందు ఆవేదన?

ప్రతిరోజు రాత్రులు నిద్రపట్టక అవస్థపడుచుంటారా? కడుపుహ్యాసులు తరచు కడుపులో ఆమ్లము కూడినందువల్లనే వచ్చునని వైద్యశాస్త్రజ్ఞుల్యా బుజువు కాబడినది. కాబట్టి మీకు ఆజీర్ణము, పైత్యోదకము, వాయువు, సంకెనుంట, జ్వరము లేక తత్సంబంధమైన జీర్ణకోశ వ్యాధులతో రాత్రులు నిద్రాభంగం కలుగుచుండిన ఈ పని చేయండి. ఘాటైన వర్తకునికర్థ ఒకసీసా "బైసురేటెడ్" మగ్నీషియా "Bisurated" Magnesia తెచ్చుకొనండి. ఒక చెమిచాడు నీళ్లలో వేసుకొని పుచ్చుకొనండి లేక 4, 5 నీళ్లలు వేసుకొనండి. అంటితో మీ కడుపులోని అధిక ఆమ్లం సమపరచును. కడుపులో మంట నయమగును. ఈ మోతాదును భోజనానంతరం ప్రతిసారి కొంతకాలం పుచ్చుకొనండి. "బైసురేటెడ్" మెగ్నీషియా "Bisurated" Magnesia మీకు పూర్తిగా గుణమిచ్చును. No. 2

BISMAG
REGD TRADE MARK

"బైసురేటెడ్" మగ్నీషియా (స్టర్లింగ్ "విస్కాగ్")
**దానిని అంతమొందించును!**

ప్రస్తుతం మామూలు "బిస్మాగ్" సరుకు బదులు యుద్ధకాలపు ప్యాకింగులో అమ్మబడుచున్నది. మీరు కొనే ప్రతి సీసాపైన "బిస్మాగ్" సీలు విడదీయకుండా వున్నది లేనిది గమనించుడు.

వెలలు: చిన్నసైజుకరు. 1-2-0, పెద్దసైజుకరు. 2-4-0 కంటె హెచ్చు చెల్లించవద్దు.

బిస్మాగ్ లిమిటెడ్,
బ్రేజన్ రోడ్డు, లండన్, ఎన్. 16.

## స్త్రీల చేతిసంచులు

మొసలి, పాము, యితర చర్మములతో స్త్రీల చేతిసంచులను తయారుచేయుటకు మంచి నైపుణ్యముగల పనివారు కావలెను స్వయంగావచ్చి మాతో సంప్రదింపుడు:

ముసాఫర్ C/o ఎం. నటేశ చెట్టి అండ్ కో.,
56, అండర్సన్ వీధి, మద్రాసు

## ముఖ్య గమనింపు

ఆనందసుధ:- బలహీనతకు, అందువలన కలిగిన నపుంసకత్వాదులకు 8 బా॥ రు. 2/8

సుధాకస్తూరివటి:- ఆకీర్ణము, జ్వరము మొ॥ వ్యాధులకు 50మా॥ అ. 8

ఆరోగ్యసుధ:- సమస్త మేహ వ్యాధులకు 60 మా॥ రు. 4

స్త్రీసుధ:- స్త్రీల సమస్త వ్యాధులకు 60 మా॥ రు. 3

భృంగామలకతైలం:- సమస్త శిరోవ్యాధులకు 4 బా॥ రు. 1

మాదీఫలరసాయనం:- సమస్త వైద్యవ్యాధులకు 4 బా॥ రు. 1

పై మందులు అందరికిని వికిగా నష్టలుచేయబడును. పూర్వదర్శనానికు 250 రకముల మందులు కలవు.

డా॥ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి&సన్సు
రాజమండ్రి (M. S. M. Ry.)

## తేనె

పిన్నలకు, పెద్దలకు ప్రకృతిసిద్ధమైన టానిక్
ప్లాంటర్సు కాఫీ ప్రసిద్ధాలయ,
గుంటూరు - ఆంధ్రదేశమంతటా బ్రాంచీలు కలవు.

కాఫీ ఉపయోగించు అన్నదారులకు
ప్రత్యేకించి కాఫీ ప్రియులకు
40 మాత్రలపెట్టె 1-2-0
శాంపిల్ ప్యాకెట్ 0-1-0
నిర్భయముగా వాడవచ్చును
సాక్షి, ఫలితమివ్వకపోతే జెబ్బాదా.
ట్రావెన్కోరు మద్రాసు అడుబాచలాచారివీధి
పైకెంటుబావెను. త్రిప్లికేన్.

# బంగారు విక్రయం

## రిజర్వుబ్యాంకుకి 40% లాభం

### ఆర్డినెన్సు నుండి మినహాయించరాదనుట

మదరాసు, ఫిబ్రవరి 12:—

ఆభరణాలూ, వస్తువులూ నిరోధపు ఆర్డినెన్సు నుండి మండి బంగారాలను మినహాయించుట అనవసరమనియు, ప్రజలకు నష్టదాయకమనియు తెల్పుచు ఇండియా ప్రభుత్వం వారికి వ. ఇండియా వాణిజ్యసంఘం వారు తెలియజేసిరి. మండి బంగారాల వ్యాపారమునందు వర్తకులకు నూటికి రూ. 1 మాత్రం లాభం ఉండును. రిజర్వుబ్యాంకు లండనులో అవున్సు పా॥ 8-8-0 చొ॥న కొన్న బంగారం ఇండియాలో తులం రు. 71-4-0 చొ॥న విక్రయించుటలో నూటికి 40 వంతు లాభం పొందుచున్నారు. అది అన్యాయం. కనుక మండి బంగారాల వ్యాపారము ఆర్డినెన్సు నుండి మినహాయింపరాదని కోరిరి.

రిజర్వుబ్యాంకువారు, మదరాసు శాఖలో నిన్నటినుంచి బంగారం విక్రయించుట ప్రారంభించిరి. తులంరూ 71-4-0 చొ॥న ఒక తులం ముక్కలు, 5 తులాల ముక్కలు విక్రయించుచున్నారు.

ఇందువలన కరెన్సీనోట్లు దాచుకోవడం తగ్గిపోవునని అధికారుల ఉద్దేశమయినట్లుంది. తులంముక్క నిక్కలు, పావలాయంత ఉంది. రెండులాలముక్క, నాల్గుపలకలు నిలువుఖడ్గిగా నుంది. నిన్న సుమారు 500 తులాలు విక్రయించిరి.

### రేషనింగు తేదీలు

ఫిబ్రవరి 13 వ తేదీనుండి అనకాపల్లిలోను, 20 తేదీనుండి శ్రీకాకుళంలోను బియ్యం రేషనింగు ప్రారంభించబడును.

ఇప్పటికి 31 నగరాలందు బియ్యం రేషనింగు ప్రారంభమైనది. యింకో 87 నగరాలందు ఏప్రిలు 15 నరికి ప్రారంభం కాగలదు.

### రేషనుబియ్యం ఖర్చుతగ్గుట

మదరాసు నగరంలో రేషనింగుస్కీము ప్రకారం నెలకు రూ 11000 టన్నులు దిగుమతి కావలసియున్నది. కాని 10,000 ట. మాత్రము దిగుమతియైనది. అయినను అందు 8,500 ట. మాత్రం రేషనుకార్డులు గలవారు కొనిరి. అనగా 1,500 ట. మిగిలియున్నది. ఇందు 1000 టన్నులు జిల్లాలకు అధికారులు పంపుచున్నారు.

### అదనపు జిల్లాలలో రేషనింగు

చన్నరాష్ట్రమునందు అదనముగా భాన్యం పండు తంజావూరు, నెల్లూరువంటి జిల్లాలందు మునిసిపలు నగరాలలో రేషనింగు యితర లోటుజిల్లాల నగరములందు రేషనింగు అమలు జరిగినానక ప్రారంభించబడును. అచట రేషనింగు పద్ధతి వేరు విధంగా నుండును. స్వంతభూమి లున్నవారు సాలు పరి సరకు నిలవా యుంచుకొనుటకు అనుమతించబడును.

### అడవులను తీసుకొను అధికారం

మదరాసు రాష్ట్రంలో ప్రైవేటు వ్యక్తులకుండే అడవులందు, అభివృద్ధికోసమయి చేయవలసిన పనులు చేయనపుడు, సదరు వ్యక్తులకు నోటీసు యిచ్చి, వారి అడవులను ప్రభుత్వంవారు వశంచేసుకొని, ఒక ఉద్యోగిని నియమించి, తగిన పనులు చేయించి, లాభాలుంటే అతనికిచ్చేందుకు ప్రభుత్వం వారికి అధికారం యిస్తూ మదరాసు ఫారెస్టు ఆక్టు సవరణ యీవారం గజిటులో ప్రకటించబడెను.

### స్థానిక సంస్థలు

పడమటి గోదావరి, నెల్లూరు జిల్లాబోర్డులు, నెల్లూరు మధుర మునిసిపలు సంఘములు 1944 నవంబరువరకు కొనసాగునట్లు ప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరి.

### ఎల్. ఎస్. ప్రభుగారి విడుదల

మధ్యరాష్ట్రీయులందు నిర్బంధము లోనుండి అస్వస్థతచే మదరాసు జనరలు ఆస్పత్రికి మార్చబడిన ఎల్. ఎస్. ప్రభు (డిటెన్యూగారిని ప్రభుత్వంవారు ఎట్టి షరతులు లేకుండ విడుదలచేసిరి.

### ద. కనరాలో బియ్యం కరువు

దక్షిణ కనరాజిల్లాయందు సంటలుచెడి బియ్యం చాలకున్న పనియు, 18000 టన్నులు దిగుమతి చేయవలసి యున్నదని కోరుచు, ఎ. ఓ. పెట్టి ఎం. ఎల్. ఏ. గారు ఆ జిల్లా ఆహారసంఘం తరఫున అక్టోబరు రామమూర్తి గారిదగ్గరకు రాయబారంపంపి నేడు తెలిపిరి.

### ఉద్యోగుల మార్పు

మచిలీపట్నంగారు తు॥ గోదావరి తాసిల్దారు విశాఖపట్నం స్పెషలు డిప్టీకలక్టరుగా నియమింపబడిరి.

టి. కృష్ణకుమారుగారు, హోము శాఖ అసిస్టెంటు కార్యదర్శి ఫిబ్రవరి 2 తే నుండి 1 నల జెలదొరగంగబడిరి.

### బండిచార్జీలు

వివిధ ప్రాంతములందు చెడు ఇనుమును సేకరించి, దానినుండి బండిచక్రాలకు ఇనుప పట్టాలను తయారుచేయుటకు, కొన్ని జిల్లాలందు సహకారసంఘము పనిచేయుచున్నదని తెలిపిరి.

# చన్నరాష్ట్రంలో పశువృద్ధి

### యుద్ధానంతరపు స్కీము

యుద్ధానంతర అభివృద్ధి విధానమునందు మదరాసు ప్రభుత్వంవారు పశు సంతతిని పెంచుటకు నిశ్చయించిరి. మంచి కంగాయం, ఒంగోలుజాతుల ఎడ్లను, సంకీఆవులను కొన్ని వేలను పెంచిపోషించవలచిరి. ఇది చన్నరాష్ట్రమునకు చాల అవసరము. ఏమన చాల పశువులు నశించి, కృశించినందున నంతి వేయబడుచున్నవి. మైసూరు అదేరకు యీ రాష్ట్రమునకు యెగుమతి చేయుచుండిన ఎడ్లను యుద్ధసమయంలో పంపుట మానివేసెను. అందు చే మదరాసుచుట్టుపట్ల జిల్లాలలో వ్యవసాయమునకు రవాణాలకు చాల యిబ్బందిగా నుంది. ఎనుమతి నిషేధమును తొలగించుటకు మైసూరునకు కీలులేకుండెను. కనుక చెన్నరాష్ట్రమునకు అవసరమైన ఎడ్లను నన్నింటిని యీ రాష్ట్రమునందే సృష్టించుకోవాలి. ఇకముందు మైసూరుపై ఆధారపడి లాభంలేదు. ఇందువలన సాలీనా మైసూరునకు పోవున్న ఒక కోటి రూపాయలు యీ రాష్ట్రమునకే మిగులును, అని అక్టోబరు రామమూర్తిగారు నేడు విలేఖరులతో ముచ్చటించుచు తెలిపిరి.

పిన్నవయస్సుగా నున్న వివిధ జిల్లాలలోని పెయ్యలను తెచ్చి కొండప్రదేశములలోని అడవులందు మేపించి వాటిని పుష్టికరమును మంచిపశువులుగా పెంచి మందలుచేసి సంతతిని వృద్ధిచేయ వలచిరి.

### వఱద బాధితుల సహాయానికి కార్పొరేషను వ్యయం

మదరాసు, ఫిబ్రవరి 11:—

మదరాసులో వఱదబాధితుల సహాయమునకై కార్పొరేషను వ్యయపరచిన రూ 50 వేల మొత్తమును ప్రభుత్వంవారి నుండి ఋణముగా అడిగియుండిరి. ప్రభుత్వంవారు రాష్ట్రాదాయంనుండి ఆ సొమ్ము యివ్వలేరని తెలుపుతూ, ఆ వ్యయమునకు అనుమతి మాత్రం ఒసగిరి.

### ప్రాకృత కవుల ఘనత

మద్రాసు, ఫిబ్రవరి 13:

కవిసామ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు యీదినం, క్రైస్తవ కళాశాలలో ఆంధ్రభాషాపరంజని సంఘమువారి యాజమాన్యమున ప్రాకృతకవుల ఘనతనుగురించి ఉపన్యసించిరి. ఎన్. వి. కృష్ణమూర్తిగారు ప్రార్థనసల్పిరి. గజ్జెల జగన్నాథగారు, యీ సంఘాధ్యక్షులు, ఉపన్యాసకుని సభికులకు పరిచయపఱ్చిరి.

శ్రీ సత్యనారాయణగారు, భవభూతి, నన్నయ, తిక్కన, ఎఱ్ఱాప్రగడ కాళిదాసు యిత్యాది ప్రాకృతకవుల పోకడలను, ఘనతను పొగడుచు వారి కవిత్వములోనుంచి నిదర్శన పూర్వకముగా విశదపరచిరి. భవభూతి ఉత్తరరామచరితంలోని "కాకికానాంచ సాఘాతం" అనే శ్లోకాన్ని చదివి దానిని విమర్శించి, అందలి గొప్పతనాన్ని చెప్పిరి.

కవిగారు తమ ఆహ్వానమును దయతో అంగీకరించినందుకు సభాధ్యక్షులు తమ సంతోషమును తెలిపి సభను ముగించిరి.

# పరిశ్రమలందు కనీస వేతన నియమం

### అమలుజరుపుటకు ప్రత్యేక సంఘాలు

(స్వకీయ విలేఖరి)

ఢిల్లీ, ఫిబ్రవరి 12:—

ప్రతిపరిశ్రమయందును కనీసవేతన నియమముఉండాలనుసూత్రమును గనె లలోలక్నోలో జరిగిన స్టాండింగు లేబరుకమిటీ సభయందు అంగీకరించబడెను. దీనిని ఎట్లు అమలుజరుపుట అనే విషయం యిచట అధికారులు సంప్రదించుచున్నారు.

ప్రభుత్వము, పరిశ్రమ యజమానులు కార్మికులు, యీ త్రిగుణ ప్రతినిధులుగల ఒక ప్రేడు బోర్డును ప్రభుత్వంవారు స్థాపించెదరు. ఒకే పరిశ్రమ అనేక ప్రాంతములందుండవచ్చును. కనుక ప్రతి పరిశ్రమకు ప్రాంతీయ సంఘములను (రీజియనలు ప్రేడు బోర్డు) స్థాపించెదరు. వివిధ పరిశ్రమలకు సంబంధించిన యీ బోర్డులన్నింటికి పనిని సమన్వయింపజేయుటకు కేంద్రమున ఢిల్లీలోనూ తన సంస్థ ఏర్పాటు చేయబడును.

### అభ్రకం పరిశ్రమ

ఈ దేశంలో అభ్రకం పరిశ్రమ అభివృద్ధి చేయుటకు వెంటనే యెట్టి అవకాశములు గలవో యన్నదానంతరం యెట్టి అవకాశములు గలవో ఇండియా ప్రభుత్వంవారు శ్రద్ధగా విచారించుచున్నారు. తమ నిపుణ సలహాదారులు చెప్పే సలహాలను వెంటనే అమలు జరిపెదరు. అభ్రకం గనుల పరిశ్రమ కేంద్ర ప్రభుత్వపరిపాలన క్రిందకు మార్చనున్నారు.

# దేశీయవైద్య విద్యాభ్యాస ప్రాముఖ్యం

## కెప్టన్ శ్రీనివాసమూర్తి గారి ప్రసంగం

### బెజవాడసభలో యల్. ఐ యమ్ వైద్యుల కోరికలు

బెజవాడ, ఫిబ్రవరి 13 —

ఇండియన్ మెడిసిన్ పట్ల మనుపు రాష్ట్రీయులను పరిపాలించిన జాతీయప్రభుత్వము సైతం ఔదాసీన్యం వహించినదనీ, సవతితల్లి ప్రేమనే నేడూ ప్రభుత్వం చూపుతున్నదనీ నేడు అధ్యక్షుడు తన ఉపన్యాసంలో 13 వ చన్నరాష్ట్ర యల్. ఐ. యం. వైద్యులసభలో సూచించిరి.

### సభా ప్రారంభోత్సవము

ప్రారంభోత్సవంశ్రీ చుండయ్య వెంకటరెడ్డిగారిచే జరుపబడినది. డా॥ వై. సూర్యనారాయణరావుగారు ప్రతినిధులకు స్వాగతమిచ్చిరి.

కెప్టన్ జి. శ్రీనివాసమూర్తిగారు ధ్వజారోహణోత్సవమును జరిపిరి. ఓపుభులప్రసన్నారంభోత్సవమును శ్రీ డాక్టరు ద్వారకానందగారు జరిపిరి.

### లేడీ యల్. ఐ. యమ్.లకు సహోదాహరణ

శిశుసంరక్షక, ప్రసూతిగృహనిర్వహణ సంస్థలందు అల్లోపతివైద్యం అభ్యసించిన వారితోబాటుగా సమానమైన సహోదాహరణ లేడీ యల్. ఐ. యమ్.లకు ఇవ్వకపోవడం అన్యాయమని సభాధ్యక్షులు తెలియజేసిరి. వాళ్లు దేశీయవైద్యుల కోర్కెలను ఇట్లు పేర్కొనిరి: "దేశీయమందులు బాగా సఫలయికావలెను. వాటి ధరలు కంట్రోల్ కావలెను. యల్. ఐ. యమ్. పరీక్షకు పలలో కొందరికి తాపత్రయగిలిగిన యల్. ఐ. యమ్. వైద్యులను నియమించవలెను. అక్రమమైన నిబంధనల తొలగింపుకై దేశీయవైద్యులు ఆందోళన సాగించవలెను."

దేశీయవైద్య ప్రాశస్త్యమును గూర్చి ప్రస్తావించి అల్లోపతి కుదుర్చబడిన జాడ్యములను కొన్నిటిని అమోఘంగా ఆయుర్వేదం కుదుర్చగలిగి వున్నదని అధ్యక్షులు పలికిరి.

### దేశీయవైద్యాభ్యాసం అవశ్యం

భారతదేశంలో ఏవైద్యవిద్యావిధానంలో నైనాసరే, దేశీయవైద్యాభ్యాసం వుండి తీరవలెనని కెప్టన్ జి. శ్రీనివాసమూర్తిగారు తర్వాత ఉపన్యసిస్తూ చెప్పిరి.

పాశ్చాత్య వైద్యంలోని చక్కని సుఖ్యాంశములను మిళితంచేసి దేశీయవైద్యమును విద్యార్థులకు బోధపరచడం ఉత్తమమనీ, ఆదృష్టితో ప్రస్తుతం నెన్నపట్నం ఇండియన్ మెడికల్ స్కూల్ బోధనా పద్ధతి ఆదర్శప్రాయమని మూర్తిగారు నుడివిరి.

దేశీయవైద్యమును బోధించక, కేవలం పాశ్చాత్య వైద్యవిజ్ఞానాన్ని మాత్రమే విద్యార్థులకు బోధించడంవల్ల, సాంప్రదాయికంగా తమకు వెందగల మహత్తర విజ్ఞానసంపత్తును విద్యార్థులు కోల్పోతున్నారని మూర్తిగారు అభిప్రాయపడిరి.

### బెజవాడపురపాలకసంఘ సన్మానం

కెప్టన్ జి. శ్రీనివాసమూర్తిగారికి నేడు స్థానికపురపాలకసంఘం సన్మానపత్రం సమర్పించింది. మూర్తిగారు చెన్నపట్నం ఇండియన్ మెడిసిన్ గవర్నమెంటు స్కూలులో ప్రధానోపాధ్యాయులు.

### రాజమండ్రిలో చౌకధాన్యం డిపోలు

రాజమహేంద్రవరము, ఫిబ్రవరి 8:—

క్రమక్రమముగా ధరలు పెరుగుటయు, ఆహారపదార్థములే దొరకుట కష్టముగా నుండుటచే దీపలక్ష్మి అతిదీనముగా నుండుటను గుర్తించి చౌకబియ్యం - డిపోలను స్థాపించుటకు రాజమండ్రి సర్కిలు ఇన్స్పెక్టరుగారగు శ్రీ డి. సుబ్బారావుగారు గావించిన ప్రయత్నఫలితముగ కమిటీయొకటి ఏర్పాటుచేయబడెను. ఈ సంఘమునకు శ్రీ డి. సుబ్బారావుగారు చేత్రను. బియ్యపు వర్తకులును, కాంగ్రెసువాదియగు శ్రీ దంగేటి నారాయణస్వామిగారు కార్యదర్శి.

నేడు 3 చౌకబియ్యముడిపోలు, మూడు ప్రావిజను డిపోలు పనిచేయుచున్నవి. నారాయణస్వామి, సుబ్బారావుగార్ల సేవను అభినందించి జరుగ్రీ డి. యస్. స్ట్రాక్షీ, జిల్లా పోలీసు డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్, సూపరింటెండెంటు, మొదలయినవారు కొనియాడిరి. 1942-43 సంవత్సరములో 2 లక్షల రూపాయల చిల్లర పరపడు యీ డిపోలవారు అమ్మిరి. బియ్యపుడిపోలవలన ఆరువేల రూపాయల నష్టము వచ్చెను. ప్రావిజను డిపోలవలన 3500 రూపాయలు లాభమువచ్చెను. ఈడిపోలను పోషించుటకు స్థానికవర్తకులు, ప్రముఖులు రూ॥ 8702-13-4 విరాళముగానిచ్చిరి.

ప్రభుత్వంవారు యీ డిపోలపై నేర్పుటాన్ను తీసివేసిరి.

# రాష్ట్రవార్తలు

మా విలేఖరుల వద్దనుండి

### అనంతపురంజిల్లా కో ఆపరేటివు సెంట్రల్ బ్యాంకు

అనంతపురము, ఫిబ్రవరి 8:—

అనంతపురంజిల్లా కో ఆపరేటివ్ సెంట్రలుబ్యాంకు మహాజనసభ 6 తేదీనిజరిగెను. సంవత్సర సరిపాలనా నివేదికను ఆమోదించిరి. డిపార్టుమెంటులో కార్యదర్శిపై తమకుగల అవిశ్వాసమును సభ్యులు రికార్డు చేసిరి. బ్యాంకుపరిపాలన ప్రభుత్వముచే నామినేటుచేయబడిన ఒకకమిటిచే మూడేండ్లుగా నిర్వహింపబడుచుండెను. అభిషియల్ సెక్రెటరీకిని, కమిటీసభ్యులకును సహకార సంఘములతో ఉండవలసిన సహకారము లేక సహాయ్యము లోపించిననదనియు, అందువల్ల సహకారోద్యమమునకే భంగకరమనీ సూచించుచు, నామినేటెడు కమిటీ మరికొంతకాలము ఉండవలసినెడు ట్రాన్సిటరీ టైములను అమలులో నుంచుటకు అంగీకరింపక త్రోసివేసిరి. క్రొత్తగా డైరెక్టరుల నెన్నుకొని మూర్చి ఒకటవతేదీనుంచి చార్జిపుచ్చుకొనవలెనని తీర్మానించిరి. తాలూకాకొకరు చొప్పున 9 మంది డైరెక్టరులుగాక నాన్ క్రెడిటు సొసైటీలనుండి శ్రీ లేపాక్షి వెంకట నారాయణప్పగారును, వ్యక్తిసభ్యులనుండి శ్రీయుతులు యం. మల్లిరెడ్డి, జి. వెంకటరెడ్డి, పి. లక్ష్మీకాంతరావు, ఎ. నారాయణప్ప. యం-పి- అశ్వత్థరెడ్డిగార్లు డైరెక్టరులుగ ఎన్నుకోబడిరి.

కొన్ని చిన్నమార్పులతో బడ్జెటు అంగీకరింపబడెను. బ్యాంకు ఉద్యోగులకు ఒక నెలజీతము బోనసుగా ఇచ్చుటకు అంగీకరింపబడెను.

### కృతి సమర్పణసభ

తెనాలితాలూకా దుగ్గిరాలగ్రామంలో 6 వ తేదీని కృతిసమర్పణసభ సారస్వత మండలివారి యాజమాన్యమున శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతను జరిగినది. పశ్చిమగోదావరి మండలములనుండి తదితర మండలములనుండి పండితులు కవులు చాలామంది వచ్చిరి. కృతికర్త యగు కవిబ్రహ్మ ఏటుకూరి వెంకటనరసయ్యగారు తాముచదివిన నాయకురాలు అను ప్రబంధములోని కొన్ని ఘట్టములను వినిపించి కృతిని ఉభయభాషాప్రవీణ జంపాల వేంకట నృసింహముగారికి ప్రేమచిహ్నముగా సమర్పించిరి. కృతికర్తను గురించి, వారి కవితాప్రాశస్త్యమునుగురించి కవిరాజు, పెనుమత్స సత్యనారాయణరాజు, పల్లికొండ రంగయ్య, మందపర్తి ఉపేంద్రశర్మ, వేదుల సూర్యనారాయణశర్మ, అమిరిశెట్టి లక్ష్మయ్య నాయుడు, వడ్లమూడి వెంకటరత్నం మొదలగు కవులు పండితులు ఉపన్యసించిరి. అధ్యక్షులు శ్రీ రామచంద్రారెడ్డిగారు కవిగారి భాషాపాటవమునుగురించి విపులముగా మాట్లాడిరి.

### మదనపల్లి

ఫిబ్రవరి 8:—ఎద్దుల వ్యాపారం విషయంలో కలహంగలిగి మదనపల్లికి నాలుగు మైళ్ల దూరంలో ఉండే చేంపల్లి గ్రామంలో ఉండే వెంకటప్ప అనేవానిని అదే గ్రామానికి చేరిన ఇరువురు కొట్టి చంపినారని రిపోర్టు వచ్చినది. ముద్దాయిలు పరారి అయినారని తెలియుచున్నది. శవపరీక్ష మదనపల్లి ఆస్పత్రిలో జరిగింది. పోలీసులు విచారణ చేస్తూఉన్నారు.

కడప-మదనపల్లి బస్సు (ఎం. డి. నెం. 60) క్రింద పుడి వేడుసమీపంలో యెవరో పడి చచ్చినారన్న నేరంపైన బస్సుడ్రైవర్ మహమ్మద్ బకీషును పోలీసులు అరెస్టుచేసి పిమ్మట జామీను పైన వదలినారు. విచారణ జరుగుతూవుంది.

ఇటీవల పంచాయితీబోర్డుకు ఎక్స్ క్యూటివ్ ఆఫీసరుగ వచ్చిన జి. బాలయ్యగారు చార్జీతీసికొనిరి.

### ఆంధ్రసయింటిఫిక్ కంపెనీ కార్మికుల వివాదం

బందరు, ఫిబ్రవరి 8:—

ఆంధ్రసయింటిఫిక్ కంపెనీవారికి కార్మికులకు సమాధానం కుదరలేదు. అందుచేత నేడు కార్మికులలో అధిక సంఖ్యాకులు పనిలోకి రాలేదు.

కార్మికులను సమ్మెకట్టవలెనని ప్రోత్సహించుచుండిరను నేరారోపణక్రింద అరెస్టు చేయబడిన బి. రామారావు, ఎస్. శివరామయ్య అనువారలు నేడు జుడిషియలు మేస్ట్రేటు యెదుట హాజరు పరచబడిరి.

వారు సత్ప్రవర్తనకుగాను వెరిరు. 1000 కు జామీను నొసగవలసినదని మేస్ట్రేటు ఉత్తరువు గావించి 16 వ తేదీ వరకు గడువొసగెను.

కీ॥ శే॥ మండవ శేషగిరిరావుగారు

నర్సారావుపేట, ఫిబ్రవరి 9:

స్థానికపట్టణ వైశ్యసంఘములలో నొకరును, నుంటూరు మున్సిపల్ కౌంటర్ ప్రెస్ గౌరవ మేనేజరును, మా పట్టణ విద్యుద్దీపముల స్థాపనకు ముఖ్యకారకుడును పదమండవ శేషగిరిరావుగారు కొలది మాసములనుండియు వ్యాధిగ్రస్తులుగానుండి తమ 35 వ యేట నిన్న తేదీన మరణించిరని తెలుపుటకు విచారించుచున్నాము.

# రాష్ట్రవార్తలు

### అష్టమ అఖిలభారత రైతుమహాసభ

8 వ అఖిలభారత రైతుమహాసభ ఆహ్వానసంఘ సభ్యుల సమావేశం 5 వ తేదీని బెజవాడలో కొత్రగడ్డ నారాయణరావుగారి అధ్యక్షతను జరిగింది. మహాసభ యేర్పాట్లను గూర్చి కన్వీనరు రిపోర్టుయిచ్చినపిమ్మట జనాభుక్షులు అంగీకరింపబడినవి. మహాసభకు రు. 70000/-ల బడ్జెటు అంగీకరింపబడినది.

పిమ్మట ఆహ్వానసంఘం ఎన్నికలు జరిగాయి. శ్రీ చలసాని వాసుదేవరావుగారు ఆహ్వానసంఘాధ్యక్షులుగాను, కార్యదర్శిగా నందూరి ప్రసాదరావుగారును, కోశాధిపతిగా కొత్రగడ్డ నారాయణరావుగారును ఎన్నుకోబడ్డారు.

### బెజవాడ

బెజవాడలో వచ్చి పోవువారికి వసతి గృహములు సరిఅయినవి లేక చాలా ఇబ్బంది పడుచుండిరి. ఈ విషయమై కొందరు పురజనులు వైర్ మెన్ రావుసాహెబు డాక్టరు గోవిందరాజుల నాయుడుగారిని, వైస్ వైర్ మెన్ ముద్దా నారాయణశర్మగారిని, కమీషనరు రాఘవరెడ్డిగారిని కలిసికొని మాట్లాడిరనియు అందువిూద మునిసిపల్‌వారు ఒక విశ్రాంతిభవనము రైల్వేస్టేషనుకు సమీపములో కట్టుటకు సంకల్పించిరనియు తెలియుచున్నది.

### అయితానగరపాలెం కూనీకేసు ముద్దాయిలు నిర్దోషులని తీర్పు

తెనాలి, ఫిబ్రవరి 9:—

తెనాలి అయితానగరపాలెం కూనీకేసు సందర్భంలో సెషన్సుకోర్టులో విచారింపబడిన ముద్దాయిలు 1 కన్నెగంటి జగ్గయ్య, 2. కన్నెగంటి వెంకటరాయడుగార్లు నిర్దోషులని విడుదల గావింపబడిరి.

తెనాలితాలూకా కాంగ్రెసు ప్రముఖులు శ్రీ పుళుంబాక శ్రీరాములుగారి పేరోలు మరి రెండువారములు పొడిగింపబడెను.

కీ॥ శే॥ డా॥ కూరాడ వీర్రాజుగారు

బరంపురం, ఫిబ్రవరి 9:—

శ్రీ డా॥ కూరాడ వీరరాజుగారు పాలాపురములో కొద్దిరోజుల క్రిందట చనిపోయిరని తెలుపుట కెంతయు విచారమగుచున్నది. వీరికి 48 సం॥లు. మంచి దేశభక్తులు. 1921లో 1 సం॥లు 1930 లో 2 సం॥లు, 1931 లో 2 సం॥లు కాంగ్రెసు ఉద్యమంలో జెయిలుకి పోయియుండిరి. జల్లారి జెయిలులో ఒకసారి 70 దినములు నిరశనవ్రతము చేసిరి. గంజాం జిల్లాబోర్డు సభ్యులుగను, కొంతకాలం ప్రెసిడెంటు డెలిగేటుగను పనిచేసియుండిరి. భార్య, యిరువురు కుమార్తెలు సోదరుడుగలరు.

# మదరాసు రేడియో

14-2-1944 సోమవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ. 8-30; మ. 1 జి. యన్. దండపాణి (వీణ) మ. 2-10 సి. యస్. సీతారామన్. 3-0 రికార్డులు. సా. 5-30 యన్. ఏ. సుందరం. 6-40 జంత్రసమ్మేళనం. 7-0 విజయ 8-0 ప్రోగ్రాము (నార్లదారి తెలుగునాటకం) 8-15 ద్వారం వెంకటస్వామి నాయుడు (వీడేలు) చిమ్మర్చుక్తి రికార్డులు. 10-0 రాజా అయ్యంగారు రికార్డులు.

మదరాసు 2. ఉ. 7-40; మ. 2-5 తెలుగువార్తలు. సా. 6-40 రంగస్థల గానము. 7-0 జపానీయ డాతిల ఉ ణ మ ఘ ఉ. డు ర్నీ ఖ (తెలుగు) 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

### పుల్లలవిక్రయ నిషేధం తొలగుట

మద్రాసు, ఫిబ్రవరి 13:—

సాధారణంగా పేదవారు కర్రలు కొనుటతోబాటు చిన్న చిదుగులు కొనిపాడుచుంప్రస్తుత నిబంధనలప్రకారం కర్రలతోపాటు చిదుగులుకూడ దినుమతి నిరోధములు కలవు. పేదవారికి కష్టంగా నుండకుండుటకై రేషను కర్రలకుతోడు చిదుగులుకూడ కొనుటకు వీలుగానుండేట్లు ప్రభుత్వంవారు చిదుగుల నిరోధనియమం తొలగించిరి.

### పెరోలుపై బాపినీడుగారి విడుదల

బెజవాడ, ఫిబ్రవరి 12:—

మాగంటి బాపినీడుగారు ఒక నెల దినములు పెరోలుపై అమరావతి జెయిలునుండి విడుదలచేయబడిరి.

### "ఎక్కువ ఆహారం వండించాలి"

ఆదివారం ఆంధ్రపత్రికలో ప్రచురింపబడిన "అధిక ఆహారోత్పత్తి" వ్యాసం భాగవతుల విశ్వనాథంగారు ఢిల్లీ రేడియో స్టేషన్‌నుండి యిచ్చిన రేడియో ప్రసంగం.


**చౌకధరలలో**
సీసాలు
కార్కులు
అట్టలు
పోస్టుకార్డు
బోర్డులు
ఆయిల్ పేపరు
సెంట్లు నగైరా.
వలయువారు వెంటనే వ్రాయండి.
ది ఆంధ్రా ఇండస్ట్రీస్
(రిజిస్టర్డు)
హెడ్డాఫీసు - ఆకివీడు. (M.S.M.)

# సురాజమల్స్
వజ్రములు
నమ్మకమైన నగలవర్తకులు,
313, ఎస్ప్లనేడ్, మద్రాసు.

వేజీలు 1168 **వస్తుగుణప్రకాశిక** వెల 5-0-0
ఆయుర్వేదభూషణ, వీటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లను తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పదౌషధయోగములు, నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషను పేరు తెలుపునెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది.

# చెవుడు
"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికిసంబంధించిన పురి యేజబ్బయినగాని పోగొట్టునట్టి ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సంశయముగా పోవును చెవిటివాడు స్వచ్ఛముగావిందును చెవుడు కొంచెమైనను, ఎక్కువగా నున్నను, పూర్తి చెవుడైనను, త